


రాజారాం నాన్నగారూ, మా నాన్నగారూ చిన్నప్పటి నుండీ మిత్రులు. నెల్లూర్లో సంతపేటలో మా ఇళ్ళు ఎదురెదురుగా వుండేవి.

కాలేజీ చదువుకు నేను మద్రాసు వెళ్ళిపోయాను. పెళ్ళయింది. నేను పెద్దవాడు పుట్టకముందే నాన్న కన్నుమూశారు. రాజారాం తండ్రి అంతకుముందే మరణించారు. అప్పటికే రాజారాం ఏదో వ్యాపారం అంటూ విజయవాడ, కలకత్తా, బొంబాయి తిరిగి వస్తుండేవాడు.

నేను మద్రాసు రేడియోస్టేషన్లో చేరాను. ప్రాంతీయవార్తలు చదవడం ఉద్యోగం. కొన్నేళ్ళకు హైదరాబాద్ స్టేషన్‌కు బదిలీ అయ్యింది. అప్పటికి నా వయస్సు ముప్పై, జీతం ఆరువందలయాభై, పిల్లలు ఇద్దరు.

1968లో నన్ను ఏదో ట్రయినింగ్ కని ఢిల్లీ పంపించారు. అక్కడ దూరపు బంధువు ఒకాయన డాక్టర్‌గారుంటే, మోతీబాగ్‌లో వాళ్ళింట్లో దిగాను.

అది అక్టోబర్ నెల. ఢిల్లీలో హాయిగా వుండే ఋతువు అది. ఎండలు, చెమట ముగిసి, ఎముకలు కొరికేచలి రావడానికి ముందరి సమయం.

ఒకనాడు సాయంకాలం ట్రయినింగ్ గొడవయిపోగానే ఆ పార్లమెంటు వీధిలో బ్రాడ్‌కాస్టింగ్ హౌస్ బయట బస్‌స్టాపులో నిల్చున్నాను.

హఠాత్తుగా నన్ను పలకరించాడు రాజారాం.

"ఏరా మూర్తీ? నువ్విక్కడికెలావచ్చావ్? ఎక్కడున్నావ్? పెళ్ళయిందా? మీ చెల్లాయి ఎక్కడుంది? అమ్మగారెక్కడున్నారు?" అంటూ స్టార్ట్ & అన్‌స్టార్ట్ ప్రశ్నల పరంపర కురిపించేశాడు.

అన్నిటికీ సమాధానాలు చెబుతుండగా బస్‌స్టాప్‌నుండి ఒక ఆటోరిక్షా ఎక్కించి కనాట్‌ప్లేస్‌లోని 'వెంజర్స్'కు తీసుకు వెళ్ళాడు.

నా కలాంటి ఏర్‌కండిషన్ చేసిన, పాశ్చాత్యసంప్రదాయపు రెస్టారెంట్లు కొత్త కాదు కాని, అలాటివాటిలో సుఖంగా కూర్చోలేని దశ అది. రాజారాం మాత్రం ఇల్లరికపుటల్లుడిలా కాళ్ళు బారజాపి కూర్చున్నాడు. 'టై' ముడివదులుచేశాడు. గోల్డ్‌ఫ్లేక్ పాకెట్ తీసి నాకివ్వబోయాడు. అలవాటు లేదన్నాను.

"న్యూఢిల్లీ వచ్చినా—సంతపేట వాసన పోలేదన్నమాట" అని నవ్వి సిగరెట్టు వెలిగించాడు.

బేరర్ వచ్చాడు. అతడికి రాజారాం బాగా తెలిసివున్నట్లుంది. రాజారాం ఆర్డరిచ్చాడు.

అప్పుడిక తన కథను చెప్పాడు.

"నేను అవీ ఇవీ చిల్లరవ్యాపారా

చేస్తుందేవాడినా....అలా ఒకసారి ఈ ఢిల్లీ వచ్చాను. ఇక్కడ ఎర్రకోటలో ఒక చోట ఒక గొప్పసత్యం రాసివుంది. "ఈభూలోకం మీద ఎక్కడయినా స్వర్గం వుందీ అంటే అది ఇక్కడే! అది ఇక్కడే!! అది ఇక్కడే!!!" అని వుంది. అది పరమసత్యం అని నాకు వెంటనే అన్పించి ఇక్కడ సెటిలయిపోదా మని నిశ్చయించాను.

"ఒళ్ళువంచి పనిచేసేవాడికి, నలుగురిలో మాట్లాడడం, మెలగడం తెలిసినవాడికి ఇది మెక్కా లాటిది. ఢిల్లీకొచ్చి చెడినవాడుండడు. ఇక్కడికొచ్చి కూడా బాగాపడలేదూ అంటే వాణ్ణి నమ్మకంగా 'ఎలక్ట్రికల్ చేర్' ఎక్కించ చేయవచ్చు. ఇక్కడ పంజాబీలు చూడు... 47లో శరణార్థులుగా, ప్రాణాలు చేత బట్టు కొచ్చారు. నేడు చూడు; వారిలో ప్రతి ఒక్క డికి ఒక స్వంత ఇల్లుంది. ఇంటికి కనీసం ఒక్క స్కూటరయినా వుంది. ఎంచేతంటే? వారిది మగజాతి! దేనికీ తలవంచని జాతి; చెమటోడ్చి పనిచేయడం తెలిసిన జాతి; అవసరమయితే తలలు మార్చి వ్యాపారం చేయడం నేర్చినజాతి.

"అంతేకాదు ఎంత కష్టపడి సంపాదిస్తారో, అంత సరదాగానూ డబ్బు ఖర్చు పెట్టి జీవితాన్ని 'ఎంజాయ్' చేయగలరు. మనవైపు డబ్బు సంపాదించడం చాల మందికే తెలుసు. వారిలో పదింట తొమ్మిది మందికి ఆ డబ్బుచేత ఎలా దాస్యం చేయించు కోవాలో తెలియదు; డబ్బుకు వారు దాసులు. దానిని మూటలు కట్టడం తెలుసు; ముంతల్లో దాచడం తెలుసు; కాకపోతే కోర్టులకెక్కి మైలాపూర్ లాయర్లకు వేలకువేలు తగ లేయడం తెలుసు; ఇప్పుడిప్పుడంటే తామరశ్రీ కోసమో, గులాబిశ్రీకోసమో తపించి సినిమాలు తీయడం తెలుసు; డబ్బు పుష్కలంగా ఆర్జిస్తూ ఆర్జించిన దానిలో, కష్ట రోజులకోసం దాచవలసినంత దాచి మిగది కులాసాగా, జల్సాగా ఖర్చుపెట్టుకోవడం తెలియదు మన పీనుగులకు. ఇంతెందుకు సరిగ్గా తినడం తెలియదు; అందుకనే ఎండి పోయి ఈసురోమంటూ వుంటారు మన వాళ్ళు....ఇక్కడ తిండి చూడు. ఇక్కడ పాలు, వెన్న, జున్ను, పళ్ళరసం—ల్లీ రోజూ ఆరగించడం చూడు. అందుకు కావలసిన డబ్బును ఆర్జించడం చూడు; you will love them.

"అంచేత మూర్తీ! నేనిక్కడివాడి నయ్యాను. జీవితాన్ని ఏలాలని ఆనందాన్ని జుర్రుకోవాలని నిశ్చయించాను. కష్టపడు తున్నాను. ప్లాస్టిక్ మోడల్స్ పరిశ్రమ ఒకటి పెట్టాను. మద్రాసులోని రెండు కార్ల కంపెనీ లకు 'లైజాన్' చేస్తున్నాను. అమృతసర్ లోని ఒక ప్రింటింగ్ ప్రెస్సుల కంపెనీకి దక్షిణాదికి ఏజెంటుగా వున్నాను....బాగానే వుంది. పెళ్ళయింది. మా మామయ్య కూతురినే చేసుకున్నాను. ఇంతవరకు పిల్ల ల్లేరు. ఇప్పుడు మా ఆవిడ పురిటికోసం వెళ్ళింది—"

హోటల్‌నుండి బయటపడ్డాం; ఆటోలో తన ఇంటికి తీసుకువెళ్లాడు రాజారాం. సత్ నగర్‌లో మేడమీది వాటా; రెండు గదులు; పొడుగ్గా హార్మోనియం పెట్టెలా వుండే ఫిలిప్స్ రేడియో; గుమ్మాలకు కర్టెన్లు; వంటింట్లో గ్యాస్‌స్టవ్; పేముకుర్చీలు; రాజారాం జీవితం కులాసాగానే వున్నట్లుంది. చిన్నప్పుడు వాళ్ళింట్లో లేని కొన్ని సౌకర్యా లను తాను అమర్చుకోగలిగాడు.

ఆ పూట ఇద్దరం కలిసి అజ్మల్‌ఖాన్ రోడ్ ఆ చివరవున్న గుజరాతీ వైష్ణవ్ హోటల్‌లో భోంచేశాం. వేడిచపాతీలు, వెన్న, పప్పు, కూర, ముంతలో పెరుగు- ఇదీ భోజనం.

'అదయ్యాక బత్తాయిపళ్ల రసం గ్లాసు వెల రూపాయి తాగాము.

"మనవైపు జబ్బుపడి లేస్తే తప్ప పళ్ల రసం తాగరు. ఔనా?" అని నవ్వాడు రాజారాం.

ఆ తర్వాత విడిపోయాం.

తన ఇంటికే వచ్చి వుండమన్నాడు. కాని ఈసారికి అక్కర్లేదన్నాను.

"అయితే ప్రామిస్ చేయి. నువ్వీసారి వస్తే తిన్నగా మా ఇంటికే రావాలి! మా ఆవిడ కూడా వుంటుంది; నీక్కావలసిన ముద్దపప్పు. ఆవకాయి వేసి అన్నం పెడు తుంది రా! తప్పకుండా రావాలి!" అన్నాడు ఆప్యాయతతో.

న్యూఢిల్లీ అజ్మల్‌ఖాన్ రోడ్‌మీద నిల్చొని ఆ రాత్రి పదింటివేళ, ఆవకాయ గురించి తెలుగులో చెబుతూంటే—తెలుగువాడుగా నా గుండె పులకించింది...వాడి ఆప్యాయతకు కండ్లు చెమర్చాయి.

ఆ తర్వాత పదిరోజులకు నా ప్రయాణం గయిపోయింది. హైదరాబాద్ వచ్చేశాను. ఆ మరుసటి మార్చిలో మా ఆవిడ ఉస్మా నియా ఇంటర్ పరీక్ష రాసింది.

* * *

ఆ తర్వాత రెండేళ్ళలో నేను రాజారాంకు రెండుమూడు ఉత్తరాలు రాశాను; కాని వాడి నుండి సమాధానం మాత్రం రాలేదు. నాకు కోపం వచ్చింది. బాధకల్గింది.

కొన్నాళ్ళకు వాడి విషయమే మర్చిపోయే దశకొచ్చాను.

రేపు వినాయక చవితి అనగా ఇవాళ సాయంకాలం నేను మా ఆవిడ సుల్తాన్ బజార్‌లో పూజకు కావలసిన వస్తువులు, కూరలూ కొని, చివరకు వినాయకుడి విగ్రహం కొనాలని ఒక చోట నిల్చొని బేరా లాడుతున్నాము.

హఠాత్తుగా నా భుజంమీద చేయిపడింది.

"ఏరా! మూర్తీ! రేపు నాకూ ఉండ్రాళ్ళు పెడతావా?"

తిరిగి చూశాను.

రాజారాం!

జుత్తును ఎత్తుగా పొదలా పెంచాడు; చెవుల పక్కగా జూలు; బంగారం కడియం లాటి చేతి వాచీ; కుందేలు చెవుల్లాటి కాలర్లున్న బుష్‌షర్ట్; దానికి క్రింద వైపు రెండు జేబులు; బెల్‌బాటమ్ పంట్లాం....

మనిషి మారాడు! కనీసం వేషం మారింది.

"ఏరా! అట్లా చూస్తున్నావు మాట్లాడ కుండా...."

"నీవింక లక్షాధిపతి అయ్యావా లేదా అని చూస్తున్నాను.... అన్నట్లు మాఆవిడ గౌతమి- వీడు ఢిల్లీ వీరుడు రాజారాం."

వాడు ఆమెకు నమస్కారం పెట్టి నావీపు మీద పెద్దగా చరిచాడు.

ముగ్గరం కలిసి 'తాజ్'లోకి వెళ్ళి కాఫీ తాగాం.

అప్పుడు చెప్పాడు. అర్జంటు బిజినెస్ ట్రిప్‌మీద వచ్చాట్ట. మళ్ళీ రాత్రి ఫ్లైట్‌లోనే ఢిల్లీ వెళ్లిపోతున్నాట్ట. "నీ ఉత్తరాలన్నీ అందాయి కాని జవాబు రాయలేకపోయాను. నిజంగా తీరికలేకుండా వుంది. ఏమీ అనుకో వద్దు. నేను రాసినా రాయకపోయినా నువ్వు మాత్రం రాయడం మానకు. నీ ఉత్తరం చదువుతుంటే తెలుగుదేశంలో వున్నట్టు. మనం చిన్నప్పటిలాగే ఆడుకుంటున్నట్టు

వుంటుంది.

మా ఆవిడ నాతో పోరుతూవుంటు
ఉత్తరాలకు జవాబు రాయరేమని. అం
ఆ బిజినెస్ లెటర్స్‌కు జవాబులు డిక్టేట్
వాటి సంతకం పెట్టడానికే వీలుకాకు
పోతుంది.

ఇప్పుడు కొత్తగా రెడీమేడ్ గార్మెం
ఫ్యాక్టరీ పెట్టబోతున్నాను....మార్కెటి
పర్యేకవి జర్మనీ వెళ్తున్నాను....మాకిప్ప
ఇద్దరు అమ్మాయిలు; అన్నట్లు నా మ
మారింది....ఇదుగో విజిటింగ్ కార్డ్"
జేబులోంచి తీసిచ్చి—"ఢిల్లీ ఎప్పుడొ
న్నావు? మీ ఆవిడను పిల్లలనూ తీసుకు
మా యింటికే రావాలి. మాతోనే వుండాలి
నేను next tripలో మా ఆవిడను తీసు
మీ ఇంటికే వస్తాము—నీ అడ్రస్సు చెప్ప
చెప్పాము; రాముకున్నాడు "ఏరా....వస్తా
తప్పకుండా రండి .... వస్తానండీ....ఇ
హడావుడిగా మాట్లాడి వెళ్ళిపోతున్నంద
క్షమించండి. మీతో ఒక్కరోజుండా
వుంది కాని రేపు ఇండస్ట్రీస్ మినిస్టర్‌తో
అపాయింట్‌మెంటుంది .... వస్తామరి ...
అంటూ జనంలో కలిసిపోయాడు!

"రాజారాం అంటే ఈయనా? చాలా
బిజినెస్‌లా వుందే" అంది గౌతమి.


"ఔను....పెద్ద బిజినెసే....క్షణం తీ
వుండటంలేదు వాడికి....తెలుస్తుందిగా....

మళ్ళీ వినాయకుడి మట్టిబొమ్మలపే
చోటికి వచ్చి....తేరమాడి ఒకటి కొన్నా

"రంగుల విగ్రహం కూడా ఒకటి కొం
మండీ....సూర్యం ఆడుకుంటాడు—" అం
గౌతమి.

మా ఇంట్లో పూజకు రంగులు పూ
వినాయకుడివి వుంచే ఆనవాయితీ లే
అంచేత మా ఆరేళ్ళ అబ్బాయి సూర
కోసం ఒకటి రంగులది కొన్నాం. అమ్మా
సుజాత నాల్గేళ్లది, దానికోసం ప్లాస్టిక్ బొ
ఒకటి కొని, రిక్షా ఎక్కాం.

వినాయక చవితి అయ్యాక రెం
వారాలలో నాకు ఢిల్లీలోని యూనియ
పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుండి
ఇంటర్వ్యూకు పిలుపు వచ్చింది. సరి
ఇరవై రోజుల వ్యవధివుంది. వెంటనే ఢిల్లీ
రిజర్వేషన్ చేయించుకున్నాను. ఫలానా తే
దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌లో న్యూఢిల్లీకి వస్తున్నాన
రాజారాంకు రాశాను. వాడి దగ్గరనుం




జవాబు లేదు! ఎల్లుండి బయలుదేరుతాను అనగా టెలిగ్రాం వచ్చింది.

''రిసీవింగ్ వెడ్నెస్ డే దక్షిణ్ న్యూఢిల్లీ రాజా''

'అమ్మయ్య' అనుకున్నాను.

ఆ బుధవారం కొత్తఢిల్లీ స్టేషన్‌కి రాజారాం వచ్చాడు. నన్ను తన కారులో వాళ్ళింటికి తీసుకువెళ్లాడు. దారిలో తను నాలుగురోజుల క్రితమే జర్మనీ నుండి తిరిగి వచ్చినట్లు, రాగానే నా వుత్తరం చూచి టెలిగ్రాం ఇచ్చినట్లు చెప్పాడు.

రాజేంద్రనగర్‌లో.

ఇంటి దగ్గర కారాపాడు.

చిన్నతోట. మిలమిల మెరుస్తుంది ఇల్లు; కారాగగానే 'భౌ భౌ' మని 'గృహసింహం' గర్జన.

'సీజర్! సీజర్! నోర్ముయ్యి' అంటూ చామనచాయగా పొడుగ్గా వున్నావిడ వచ్చింది.

"శశీ! వీడే మా మూర్తి" అని గర్వంగా నన్నావిడకు పరిచయం చేశాడు.

''రండి!'' అంటూ ఆవిడ చిరునవ్వుతో నమస్కరించింది. ఆ నవ్వులో సౌజన్యం, ఆ నమస్కారంలో నవనాగరికత స్ఫురించాయి.

కలిసి డైనింగ్ టేబుల్ మీద భోజనం చేశాము.

"శశీ! ఆవకాయ, ముద్దపప్పు—మరవకు. ఒరేయ్...ఆనాడు ప్రామిస్ చేశాను....ఇదిగో తిను...." అని రాజా అంటుంటే వాడి ఆర్ద్రతకు నా మనసు స్పుత్నిక్ అయ్యింది.

ఆవిడ మధ్య మధ్య మా ఆవిడ గురించి పిల్లల గురించి అడిగింది. వాళ్ళపిల్లలు, అనుపమ, విద్యల గురించి చెప్పింది. మాటల మధ్యలో ఆవిడది బొంబాయిఅని, వాళ్ళనాన్నగారు కస్టమ్స్‌లో పెద్ద వుద్యోగంలో వుండి రిటైరయి అక్కడేవున్నారని రాజా చెప్పాడు.

భోజనాలవగానే....నాకు కేటాయించిన గదిలోకి వెళ్ళి కుర్చీలో కూర్చున్నాను. పెద్ద ఇల్లు. నాలుగయిదు గదులున్నట్లున్నాయి; అన్ని గదుల్లోనూ కార్పెట్లు, టెలిఫోన్, టెలివిజన్, రెఫ్రిజిరేటర్, బటన్ నొక్కగానే సరిగమలు పాడే కాలింగ్‌బెల్, సోఫాసెట్లు, ఫోమ్ పరుపుల మంచాలు, దళసరిగా వున్న నిలువెత్తు కర్టెన్లు, స్టీరియో రికార్డ్ ప్లేయర్ కమ్‌రేడియో.

బాగుంది....రాజారాం తను అనుకున్నదానిని సాధించాడు—అన్పించింది.

ఇంతలో వాడే నా గదిలోకి వచ్చాడు.

"ఒరేయ్ మూర్తీ! నాకు చండీఘడ్‌లో ఒక పనుంది. ఇప్పుడు కారులో బయలుదేరుతున్నాను. అక్కడ గంట పనే. అంచేత రాత్రికి ఎనిమిది తొమ్మిదిలోగా వస్తాను.... నువ్వీలోగా హాయిగా మీఇంటిలోలావుండు. బజారుకెళ్ళాలన్నా ఏవన్నా కొనాలన్నా శశిహెల్ప్ తీసుకో-అన్నట్టు రేపు ఇంటర్వ్యూ కదా....బుద్ధిగా చదువుకో....షాపింగ్ అదీ రేపు చూద్దాం" అని చెప్పి వెళ్ళిపోయాడు.

పత్రికలూ అవీ చదివి కన్ను మూశాను.

నిద్ర లేచేసరికి మూడు దాటినట్లు ౦. సిలోన్ రేడియోలో తెలుగు 'దైవం' లో "ఉపదేశాలు" కానిస్తున్నాడు.

"మీరు కాఫీ తాగుతారా, టీయ " అంటూ వచ్చింది రాజారాం భార్య.

"ఏదయినా పరవాలేదండీ...."

"మేము టీ తాగుతాం, కాని...."

"నేనూ 'టీ'యే తీసుకుంటాను."

నా గదికి అటాచ్డ్‌గావున్న బా రూమ్‌లో ముఖం కడుక్కుని వచ్చాను.

టీ, బిస్కెట్లు, కారప్పూస, అరటిప వున్న ట్రేని వంటమనిషి తీసుకుని వె రాగా రాజారాం భార్య గదిలోకి వచ్చింది.

ట్రేని టీపాయ్ మీద పెట్టి వెళ్ళిం. ఆమె కుర్చీలో కూచుంది, "తీసుకోం" అంది.

దాదాపు గంటసేపు ఆమె ఏవేవో మా డింది. ఆమె విషయ పరిజ్ఞానం, ఆమె ప్ర శ్నలో ఘాటలో వున్న స్వేచ్ఛభావం నా కొత్తగావుంది. కేట్ మిల్లర్, డెస్మం మారిస్, రంగనాయకమ్మ, ఫ్రాంకోయి సాగా—ల గురించి ఆమె మాట్లాడుతుం నేనూ చెవులప్పగించి విన్నాను. నేనూ కొద్ది చదువుకున్నాను. ఆమె చెబుతున్న వ గురించి ఆమెకు తెలిసినంతగా నా తెలియదు.

బొంబాయిలాటి వూళ్ళో పుట్టి, పెరి చదువుకుని, ఢిల్లీలాటి మహానగరంలో ని సించే విద్యావంతురాయిన ఆధునిక మహి వ్యక్తిత్వం యింతగా వికసిస్తుందేమో నవ్పించింది.

ఆ తర్వాత వాళ్ళ పిల్లలు వచ్చారు. కాన్వెంటు యూనిఫారాల్లో, కత్తిరించిన జుత్తుల్తో — ఆకర్షణీయంగా వున్నారు; 'మమ్మీ' అంటు తల్లిని వాటేసుకున్నారు తల్లిగా కళిరేఖలో ఇంకో వ్యక్తిని గమనించాను.

ఆమె నాకిదివరకు తెలిసిన స్త్రీలందరికన్న భిన్నంగా వుంది.

సాయంకాలం ఆమె ఆయాతోబాటు బజారు వెళ్ళింది.

వచ్చింది.

నేను ఇంటర్‌వ్యూ నిమిత్తం అశోకుడి నుండి సంజయ్‌గాంధిదాక, పంచవర్షప్రణాళిక నుండి వరిపైరుకు కావలసిన ఎరువులదాకా —నానారకాల గడ్డిని రుచి చూస్తూ కాలం గడిపాను.

రాత్రి ఎనిమిదయింది.

హాల్లో ఫోన్ మోగుతుంది; ఎవరూ తీయకపోవడం చూచి, నేనే వెళ్ళి తీశాను.

చండీఘడ్ నుంచి రాజా మాట్లాడాడు.

"ఎవరది మూర్తా.... కళిలేదా ఇంట్లో?"

"లోపలెక్కడో వున్నట్లున్నారు పిలుస్తానుండు—"

"అక్కర్లేదు.... నేచెప్పేది విను. నేను కలుద్దామని వచ్చిన మినిస్టర్ ఎక్కడో టూర్ వెళ్ళాడు. రాత్రికివస్తాట్ట; అంచేత యీరాత్రికి నేనిక్కడే వుండిపోయి, పొద్దునే అతడిని కలుసుకుని వస్తా....ప్రయత్నం ఫలిస్తే రెండులక్షల పనిగాబాబూ.... నువ్వు హాయిగా భోంచేసినిద్రపో.... రేపు పదింటికల్లావస్తాను. నువ్వు ఇంటర్‌వ్యూ బాగా చేయి."

వాడిలా మాట్లాడుతుండగా మధ్యలో కళిరేఖ వచ్చింది; ఆమె చేతికి ఫోన్ యిచ్చి నేను నా గదిలోకి వెళ్ళిపోయాను.

ఇంకో అయిదు నిముషాలకు ఆమె వచ్చింది.

నాతోనేమో పొద్దున్న "ఇవాళ మూర్తి కూడా వచ్చాడు; రాత్రికి 'అశోకా'కు వెళ్ళి భోజనం చేసి 'చాణక్య'లో రాక్‌హడ్సన్ సినిమా వుంది. మూడు టిక్కట్లు రిజర్వ్ చేయించాను. తప్పక వెళ్దాం" అన్నారు. ఇప్పుడేమో రాత్రికి రాలేను అని ఫోన్‌చేశారు; ప్రోగ్రాం అంతా కాన్సిల్ అయింది. ఇలా జరగడం ఇది వెయ్యొన్నొకటోసారి అయి వుంటుంది."

ఆమె గొంతులోని నిరాశ స్పష్టంగా తెలుస్తూంది.

"పిల్లలతోనూ అంతే—ఇదిగో ఈ ఆదివారం 'జూ'కు వెడదాం అని వారమంతా వూరిస్తారు. తీరా 'ఆదివారం ఉదయం ఆరింటికే లేచి 'బ్రేక్‌ఫాస్ట్'యినా తీసుకోకుండా పరుగెడుతూ 'ఇవాళ ఫ్యాక్టరీలో చాలా ముఖ్యమైన మోల్డింగ్ వుంది; పిల్లల్ని నువ్వు 'జూ'కు తీసుకెళ్ళు కళి!" అని కారు తాళాలు నా మొహాన పారేసిపోతారు. ఏ అర్ధరాత్రికో వస్తారు అలిసిపోయి; అన్నం తినడానికికూడా


Estd. : 1953 Phone : 74378

**SHANTILAL & COMPANY,**

Pharmaceutical Distributors

10/75, Park Road, Vijayawada-1

*Distributors & Stockists For*

MAY & BAKER (India) PRIVATE LTD ,
WARNER HINDUSTAN LTD ,
DEYS MEDICAL STORES PRIVATE LTD ,
RANBAXY LABORATORIES LTD.,
STANDARD PHARMACEUTICALS LTD.,
THERAPEUTIC PHARMACEUTICALS

EASTERN DRUG CO , LTD ,
GOVT. OIL FACTORY, KERALA.
SURCOT COTTON INDUSTRIES, RENIGUNTA
JINTHAN THERMOMETERS
SERUM INSTITUTE OF INDIA

*Dealers in :* Drugs & Chemicals
*Suppliers to* Hospitals & Govt. Institutes

**20 YEARS OF SERVICE IN ANDHRA PRADESH**

ఓపిక వుండదు.

ఆమె చెబుతున్నది వింటుంటే నామ స్సు ఎన్నో దారుల వెంబడి పరుగె ంది. రాజారాం కూడా ఎన్నోదారుల వెంబడి పరు గెడుతున్నాడు. చక్కని రాజమార్గం అం లో ఒక్కటయినా వుందా. లే—?

పిల్లలతోబాటు కూచుని టెలివిజ లో 'చిత్రాహార్' అన్న సినిమా పాటల ర్య క్రమాన్ని చూశాము. ఆ తర్వాత ల్లలు భోజనం చేసిపడుకున్నారు.

తొమ్మిది అయింది.

రేడియోలో ఇంగ్లీషు వార్తలు ఐద లయ్యాయి. ప్రధానమంత్రి గారి ఉప శాల పారాంశాన్ని. సుశీల్ ఝవేరి తన సుం కరమైన ఉచ్చారణతో, రుద్దుతున్నాడు.

"తీసుకోండి!" అంటూ శశిరేఖ ండు చిన్నగ్లాసులతో వచ్చింది.

గ్లాసులోని విస్కీ నన్ను చూచి నః ంది.

నేను దాన్ని. ఆమెను చూసి ః ంత పోయాను.

తల వూపాను. "నా. కలవాటు లేద డీ!"

ఆమె కనుబొమలు ఆశ్చర్యంతో అర్ధ చంద్రాకారం దాల్చాయి. ఆమె పెదవు మీద చిరునవ్వు.

తన గ్లాసునక్కడ వుంచి, ఫ్రిజ్ ( రకు వెళ్ళి. నిమిషం తర్వాత ఇంకొక ( సుతో వచ్చింది.

"ఇది ఆపిల్ జ్యూస్! అభ్య తరం లేదనుకుంటాను—" అంటూ ఇచ్చిం . తీసుకున్నాను.

"ఆశ్చర్యంగా వుందే ...మీకు 'డ్రింక్స్' అలవాటు లేదా?...." అంటూ మొదలెట్టి జీవితం గురించి ఆమె ఫిలాసఫీని ఎంతో అందంగా విడమర్చి చెప్పింది.

"ఇప్పుడు మీకు నేనీ డ్రింక్ తాగడం చాల చోద్యంగాను, నీతి బాహ్యంగాను వుంటుంది. కాని మా ఇంట్లో నేను, నాన్న, అమ్మ అందరం భోజనం ముందుగా కొద్దిగా అప్పిటైజింగ్ డోస్ తీసుకోవడం అలవాటు. ఉల్లిపాయలు తినని వాడికి వెల్లుల్లి తినేవాడిని చూస్తే 'కలికాలం' అనిపిస్తుంది. రాజా, చూడండి ఎంతో సరదా మనిషి, కాని క్షణం తీరికవుండదు. పెళ్ళయిన కొత్తలో ఎంత జల్సాగా తిరిగామో, జీవించామో.... అంతే రాను రాను....ఆ బిజినెస్ అతడి ప్రేయసి. జీవితం ఆనందం అయిపోయింది. ఈ పిల్లలు ఇల్లు సంసారం ఇదంతా నా మీద పడ్డాయి. 'కంపెనీ' కోసం నేనెంత వాచిపోతుంటానో మీకు చెబుతే తెలియదు....ఈయన పార్టనర్ బల్‌బీర్ సింగని వున్నాడు; ఆ దంపతులు బాంక్ మేనేజర్ తివారీ ఫ్యామిలీ హెల్త్ సెక్రటరీ కుల్వంత్‌రాయ్ వాళ్ళే మా ఆప్తులు. వాళ్ళలో కలిసివున్నప్పుడు, ఎక్కడికయినా వెళ్ళినప్పుడు హాయిగా వుంటుంది. అంతే ఈయన ఏడాదికి ఏ నాలుగయిదు సార్లో ఎక్కడికన్న తీసుకెళ్తే గొప్ప....చెక్‌బుక్, తాళాలు నాకిచ్చేసి పరుగులు తీస్తుంటారు ... అంచేత నాకు అందినంత మేర ఆనందంగా జీవించడమే నా అభిమతం...." అంటూ చెప్పుకుపోయింది.

ఇంత రూపసి. ఇంత విద్యావతి అయిన ఇల్లాలు. పిల్లలు, ఇల్లు, వసతులు వుండికూడ రాజా....పరుగులు....!!?

భోజనాలయ్యాయి—

మరునాడు ఇంటర్‌వ్యూ అయింది.

రాజా వచ్చాడు. అతడెంత వారించినా అంతకు ముందు రిజర్వేషన్ చేసుకున్న ప్రకారం నేనా సాయంకాలం బండిలో హైదరాబాద్‌కు బయలుదేరాను.

ఈ ఇంటర్‌వ్యూలో జయం నాదవుతుందా? ఈ వుద్యోగం వస్తుందా? నెలకింకో రెండు వందలు అదనంగా చేతికొస్తాయా? పిల్లలిద్దరూ పెరిగేనాటికి వాళ్ళకు కావలసినవన్నీ అమర్చగలనా? జీవితపు పందెంలో పరుగుకు కావలసిన శక్తి వాళ్ళకు నేనివ్వగలనా?— ఇవీ రైల్లో నా ఆలోచనలు.

హఠాత్తుగా అన్పించింది....రాజారాంకు ఇలాటి తీరిక వస్తే వాడు దేన్ని గురించి ఆలోచిస్తుంటాడు? బహుశ అమెరికాకు ఎగుమతుల గురించి కాబోలు నన్పించింది.

* * *

చివరకు నాకా వుద్యోగం రాలేదు.

మరో మూడేళ్ళ తర్వాత ఇంగ్లీషు దినపత్రికలో రాజా ఫోటో కన్పించింది. "సుప్రసిద్ధ వాణిజ్యవేత్త రాజారాం, ఎగుమతిదార్ల సమాఖ్యకు అధ్యక్షులుగా ఎన్నిక"యిన వార్త వివరంగా వుంది. నాకు సంతోషం అన్పిం





RAJA GOLD
COVERING WORKS
(Regd.,)

*Head Office :*
MACHILIPATNAM-1

—: *Show Rooms* :—

Vijayawada-1, Vijayawada-2
Main Bazaar,
ELURU,
HYDERABAD-20.

చింది. కాని ఆ సంతోషపు జాబిలిమ మచ్చలా శశిరేఖ గుర్తుకొచ్చింది. వెంట పక్క పేజీలో 20 సూత్రాల కార్యక్రమంపై దృష్టి మరల్చాను.

హఠాత్తుగా నాకు ఢిల్లీ ఆకాశవాణి న్యూస్ రూమ్‌లోకి బదిలీ అయింది.

ముందు ఒంటరిగా ఢిల్లీ చేరాను. క ల్బాగ్‌లో ఒక తమిళహోటల్‌లో దిగాన డ్యూటీలో జాయినయ్యాను.

రాజా ఎలా వున్నాడు? ఏం చేస్తున్నాడ

ఒక సాయంకాలం రాజేంద్రనగర్ వాళ్ళింటికి వెళ్ళాను. వాళ్ళక్కడ లేర స్వంత ఇల్లు కట్టుకుని వెళ్ళిపోయారట డిఫెన్స్ కాలనీలో వాళ్ళయిల్లు అని చెప్పా కాని అడ్రసు చెప్పలేక పోయారు.

ఇంకెవరో మిత్రులు - రాజు మనదేశంలో ఉండటంలేదని, హాంకాంగ్‌లో వుంటుంట డని అన్నారు.

హఠాత్తుగా తోచింది. టెలిఫోన్ డై క్టర్ తీసిచూశాను.

రాజారాంలు అయిదుగురున్నారు. కా "రాజారాం జి." ఒక్కడే. ఇంటి అడ్రస టెలిఫోన్ నెంబరు రాసుకున్నాను. ఫో చేశాను, ఎవరూ తీయలేదు. నాలుగయిద సార్లు చేసినా అదేఫలితం. మరి అతడిభార కూడా లేదా?

మరునాడే ఆ అడ్రసు వెతుక్కుంటు వెళ్ళాను. ఆయా, వంటమనిషి, గేట్ కీపర్, 'సీజర్' వున్నారు. సీజర్ నన్ను గుర్తుపట్టి వాసనచూసి, గెంతులేపి నా మీద కురికి ప్రేమ ప్రకటించింది. అయ్యగారి ఒంట్లో బాగులేదని మిషన్ హాస్పిటల్లోవున్నా రని ఆయా చెప్పింది. అమ్మగారు హాస్పి టల్‌కే వెళ్ళారట. పిల్లల్ని బొంబాయిలో తాతగారి దగ్గ వుంచారట.

ఇవాళ టయిమయిపోయింది. రేపు ఆస్ప త్రికి వెళ్ళాలి అని నిశ్చయించుకున్నాను.

ఆరాత్రి భోంచేశాక రెండో ఆటకు ప్లాజాలో 'గన్స్ ఆఫ్ నవరోన్'కు వెళ్ళాను. 'హవుస్‌ఫుల్' అయినప్పటికీ అదృష్టవశాత్తు ఒకే ఒక టికెట్టురు. 6-40 ది దొరికింది. వెళ్లాను.

ఎంతద్భుతంగా తీశారు! సినిమా వస్తువు ఏదయినాసరే యెంత సిన్సియారిటీ వుంది పాశ్చాత్యుల ప్రయత్నంలో....మన యిడి యట్సు కోట్లు వెచ్చించి భారీ వర్ణచిత్రాలు తీస్తారు....తీరాచూస్తే శ్రీకృష్ణదేవరాయలు కాళ్ళకు 'బాటా' బూట్లుంటాయి అన్పించింది.

హఠాత్తుగా వెనక వరసలోంచి సరసాలు విన్పించాయి.

ఇది ఢిల్లీకదా అనుకున్నాను.

సినిమాలో ఆ కొండమీది గన్స్ లోప లికి నాయకుడు వెళ్ళి ప్రేలుడు మంటు పేర్చాడు. శత్రువులు కనుక్కున్నారు. దాడికి సిద్ధం అయ్యారు. నాయకుడు, అతని మిత్రులు కొండ అంచుకొచ్చి సముద్రంలోకి గెంతేశారు. పధ్నాలుగు లోకాలు దద్దరిల్లే శబ్దంతో ప్రేలుతున్నాయి ఆగన్స్! కళ్ళు మిరుమిట్లుగొలిపే వెలుగు .... కోటిసూర్య సమప్రభ....

"ప్స్!"

అప్రయత్నంగా వెనక్కు తిరిగింది నా తల.

మసక వెలుతురేగాని స్పష్టంగా కనిపిం చారా దంపతులు....నాకళ్ళు తిరిగాయి.

వెంటనే బయటకువచ్చి హాలు బయట ఒకపక్కగా ఒదిగి నిల్చున్నాను.

సినిమా అయింది.

తెరలు తెరలుగా జనం తరలివస్తున్నారు. కార్ల, ఆటోరిక్షాల, స్కూటర్ల రొదలు; హారన్ల అరణ్యరోదనలు.

నాకళ్ళు అలా ఆ గుమ్మాన్ని అతుక్కునే ఉన్నాయి.

అదుగో! వాళ్ళే, వాళ్ళే!

ఆమె ఆమే! ఔను....ఆ....మె....యే!

అతడి చేతి చుట్టులో ఆ....మె!

కాని అతడు....తివారీయా .... బల్‌బీర్ సింగా. కుల్వంతరాయా లేక....??

ఆరాత్రి నిద్రసరిగా రాలేదు.

మరునాడు శనివారం. సాయంకాలం ఆటోమీద, మిషన్ ఆస్పత్రికెళ్ళాను. ఎన్ క్వయిరీలో నర్సునడిగి తెలుసుకుని ఆ స్పెషల్ రూంలోకి వెళ్ళాను.

మంచంమీద తెల్లటి బెడ్‌షీట్ల మీద, చేతిలోకి బిగించిన గొట్టాలతో పడుకుని వున్నాడు రాజు.

వాడి కళ్ళల్లో నారాక వెలిగింది.

ప్రక్కన కూర్చున్నాను.

వాడి చేతిని నా చేతుల్లోకి తీసుకున్నాను.

నర్సు వచ్చింది. టెంపరేచర్ చూచింది. రాసుకుని ఇంజెక్షన్ యిచ్చింది. మిగతావన్నీ చూచింది. వెళ్ళింది.

వాడిచేయి—వాడిపోయిన వాడి చేతిని నాచేతులతో దువ్వుతున్నాను.

వాడి కళ్ళల్లో నీళ్ళు!

ఆ కన్నీళ్ళను తుడిచాను.

ఇంకో పదినిమిషాలు ఇద్దరమూ మాట్లాడ లేదు. నా మనసులో ఏముందో నాకుతెలుసు. మరి వాడిమనసులో ఏముందో—**తెలియదు.**

నెమ్మదిగా పిలిచాడు "మూర్తీ!"

"మూర్తీ! సడెన్‌గా వచ్చింది గుండె పోటు .... వారం రోజుల్లో రెండుసార్లు వచ్చింది. నేనింక బ్రతకను."

"డోన్ట్ బి ఎ ఫూల్! నీకేం డోకాలేదు. యూ విల్ లివ్....మరో పాతికేళ్లగారంటీ" అని చాలా లైట్‌గా అనాలని అన్నాను.

వాడు నవ్వాడు.

అదేమి నవ్వు?

లక్షలు గడించాక కన్పించే శూన్యపు నవ్వా?

ఎండ, గాలి, వాన, వెన్నెల, పిల్లలు, పువ్వులు, బాలసరస్వతి, తెలియకుండా తప్పించుకు పరిగెత్తి పడిపోయిన వాడినవ్వా?

ఇంతకూ వాడికి?

ఇంతకూ వాడికి తన....? తెలుసా?

ఏమో!

నిజంగా నేనేవాడి మిత్రుడినయితే వాడు హాయిగా శాశ్వతంగా కన్ను మూసుకుంటే బాగుండునని చెప్పాలేమో?

కాళ్ళు విరిగినవాడిని కబడీ ఆటకు సిద్ధం కమ్మనడం 'కర్టసీ' అవునేమోకాని 'కరెక్ట్' మాత్రంకాదు.

ఆ తర్వాత ఇంకో అరగంట వున్నాను.

మాటలులేవు మా ఇద్దరిమధ్య. వాడిచేయి నా చేతుల్లో వుండింది ఆ అరగంట సేపూ. అదే మా డయిలాగ్.

నర్సువచ్చి టైమయిందంది.

లేచాను. మళ్ళీరేపొస్తానురా అన్నాను. కదలలేక కదలలేక కదిలాను. రాజా చూపు లోని ఆ ప్రశ్నలకు జవాబులు వాడి జీవితమే చెప్పాలి. ఇంకా జీవితమంటూ వుంటే....

బయట కొచ్చాను. ఏడయింది.

వీధిదీపాలు వెలిగాయి. ఆటోరిక్షాలులేవు. బస్‌స్టాండ్‌కెళ్ళి నిల్చున్నాను.

పావుగంట తర్వాత ఒక బస్సువచ్చింది. కాని అది స్టాపులో ఆగకుండా ఇరవై గజాల ముందుకు వెళ్ళి ఆగింది. స్టాండ్‌లోవున్న ఆడా, మగా, పిల్లాపెద్దా వగరస్తూ; లేస్తూ, పడుతూ పరుగెట్టారు. ఎక్కినంత మంది ఎక్కారు. ఒకరిద్దరూ పడ్డారు. మిగతవాళ్లు ఓడిపోయారు.

నేను మాత్రం పరుగెత్తలేదు.

నేను పరిగెత్తనుగాక పరుగెత్తను.

నెమ్మదిగానే నడక ప్రారంభించాను.

సాయం సమయపుగాలి **ఆప్యాయంగా** నన్ను పలకరించింది.

నేను నడుస్తున్నాను. □□